18)దేవగాంధారి

ప॥ కల్లమాడ దొడ్డముద్ర కటకటా । చెల్లుబడికల్లలు చెప్పేరు లోకులు ॥

చ॥ యిప్పుడేబ్రహ్మదేవు డిట్టేవుండగ మీదటి- । వొప్పగుబ్రహ్మపట్టము వొకరికి వెచ్చపెట్టి ।
అప్పటి మూడుమూర్తులయందులో నీతని సరి- । చెప్పబొయ్యే రీమాట చెల్లునా లోకులకు ॥

చ॥ కైలాసము రుద్రుడుగలబ్రహ్మాండ్లకోట్లు । పోలించి విష్ణుడు కడుపున నించుకుండగాను ।
చాలి మూడుమూర్తులలో సరి యీత డంటాను । కూళలై యాడేరుగాక కూడునా లోకులకు ॥

చ॥ ఘనుడీతనిపాదము గడిగె బ్రహ్మదేవుడు । మునుముట్టి శిరసున మోచె శివుడు ।
వొనర మూడుమూర్తులం దొకడు శ్రీవేంకటేశు- । డనుమాట యిది తగవవునా లోకులకు ॥